

2 లో

## మూల్యాంకనంలో నాణ్యతకు ప్రాధాన్యం ఇవ్వాలి

- మూల్యాంకన కేంద్రాన్ని తనిఖీ చేసిన ఎంఈవో బి. సురేష్


# సంగారెడ్డి మెదక్

ఆదివారం 04 అక్టోబర్ 2026 www. praja jyothi news.com పేజీలు:09




# పేదింటి పెద్ద బాపు కేసీఆర్..

-నిరుపేద ఆడ పిల్లల పెళ్లిళ్లకు కొండంత అండ కళ్యాణ లక్ష్మి.. -నేటితో కల్యాణ లక్ష్మీ పథకానికి 12 ఏళ్లు..
- పటాన్ చెరు లో తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కెసిఆర్ చిత్ర పటానికి పాలాభిషేకం..- తులం బంగారం హామీని తుంగలో తొక్కారు..
-కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్ పథకాలను నిలిపి వేసేందుకు కుట్ర
- పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి

పటాన్ చెరు(ప్రజాజ్యోతి)

తెలంగాణ ఆడబిడ్డలకు కల్యాణ లక్ష్మీ పథకాన్ని అందించి, పెద్ద కొడుకులా, మేనమామలా అండగా నిలిచిన తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్‌కు ప్రజలు ఎప్పటికీ రుణపడి ఉంటారని పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు.కల్యాణ లక్ష్మీ పథకం ప్రారంభమై 12 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో శనివారం ఉదయం పటాన్ చెరు డివిజన్ పరిధిలోని రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహం వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమంలో తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి మాట్లాడుతూ.. దేశంలోనే మొట్ట మొదటి సారిగా కళ్యాణ లక్ష్మి పథకాన్ని ప్రవేశపెట్టి..పేద కుటుంబాల ఆడబిడ్డల వివాహాలకు ఆర్థిక భరోసా కల్పించిన మహోన్నత నాయకుడు కెసిఆర్ అని అన్నారు. 2014 నుండి 2023 వరకు లక్షల మంది నిరుపేద ఆడపిల్లల వివాహాలకు కళ్యాణ లక్ష్మి పథకం వరప్రదాయినిగా నిలిచిందన్నారు.

వివరాలు 2లో

## ప్రమాద బాధితుల ను మంత్రి శ్రీధర్‌బాబు, కాటా శ్రీనివాస్‌గౌడ్ పరామర్శ



-మెరుగైన వైద్యం అందించాలని వైద్యులకు సూచన.. - బాధిత కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉంటుందని భరోసా

పటాన్‌చెరు(ప్రజాజ్యోతి)

వికారాబాద్ జిల్లా అనంతగిరి ఘాట్ రోడ్డులో జరిగిన బస్సు ప్రమాదంలో గాయపడిన వారిని రాష్ట్ర మంత్రి శ్రీధర్‌బాబుతో కలిసి పటాన్‌చెరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కాటా శ్రీనివాస్‌గౌడ్ పరామర్శించారు. ప్రమాదంలో గాయపడిన వారిలో సంగారెడ్డి జిల్లా పటాన్‌చెరు మండలం క్యాసారం గ్రామానికి చెందిన వారు ఉన్నట్లు తెలుసుకున్న ఆయన ఆసుపత్రికి వెళ్లి క్షతగాత్రులను పరామర్శించారు.

వివరాలు 2లో

# పేదింటి పెద్ద బాపు కేసీఆర్..

మొదటిపేజీ తరువాయి



ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి మూడు సంవత్సరాలు పూర్తయినా.. ఎన్నికల సమయంలో హామీ ఇచ్చిన విధంగా కల్యాణ లక్ష్మీకి అదనంగా తులం బంగారం అందించలేదని విమర్శించారు. ఎన్నికల మేనిఫెస్టోలో తులం బంగారం ఇస్తామని హామీ ఇచ్చి, ఇప్పుడు కోర్టు కేసులను సాకుగా చూపుతూ తప్పించుకోవడం సరికాదన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే స్పందించి తెలంగాణ ఆడబిడ్డలకు క్షమాపణ చెప్పాలని, కల్యాణ లక్ష్మీ పథకం కింద అందించే ఆర్థిక సహాయానికి అదనంగా హామీ ఇచ్చిన తులం బంగారాన్ని కూడా అందించాలని డిమాండ్ చేశారు.తప్పుడు హామీలు, వాగ్దానాలతో అధికారంలోకి వచ్చిన ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన మాటను నిలబెట్టుకోవాల్సిన బాధ్యత ఉందన్నారు. ప్రభుత్వాన్ని నిద్రలేపి, ఎన్నికల హామీలను గుర్తు చేసేందుకే కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహిస్తున్నామని తెలిపారు.ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన నియోజకవర్గ స్థాయి బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులకు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ కో ఆర్డినేటర్ ఆదర్శ్ రెడ్డి, నియోజకవర్గ ప్రజా ప్రతినిధులు, మాజీ ప్రజా ప్రతినిధులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు.




# ప్రమాద బాధితుల ను మంత్రి శ్రీధర్‌బాబు, కాటా శ్రీనివాస్‌గౌడ్ పరామర్శ

మొదటిపేజీ తరువాయి

ఈ సందర్భంగా గాయపడిన వారి ఆరోగ్య పరిస్థితిని వైద్యులను అడిగి తెలుసుకున్నారు. బాధితులకు అవసరమైన వైద్య సేవలను అందించాలని, చికిత్సలో ఎలాంటి లోటుపాట్లు లేకుండా చూడాలని వైద్యులకు సూచించారు. బాధిత కుటుంబ సభ్యులతో మాట్లాడి వారికి ధైర్యం చెప్పారు. ప్రమాదం కారణంగా క్యాసారం గ్రామానికి చెందిన వారు తీవ్ర ఇబ్బందులకు గురైన విషయం తెలుసుకుని వారి పరిస్థితిపై ఆరా తీశారు.అనంతరం ప్రమాదంలో మృతి చెందిన వారి కుటుంబ సభ్యులను మంత్రి శ్రీధర్‌బాబుతో కలిసి పరామర్శించిన కాటా శ్రీనివాస్‌గౌడ్ ప్రగాఢ సానుభూతి తెలిపారు. మృతుల కుటుంబాల బాధను పంచుకుంటూ, ఈ విషాద సమయంలో ప్రభుత్వం వారికి అండగా ఉంటుందని మంత్రి శ్రీధర్‌బాబు భరోసా ఇచ్చారు.ప్రమాదంలో గాయపడిన వారికి మెరుగైన వైద్యం అందించడంతో పాటు బాధిత కుటుంబాలకు అవసరమైన సహాయ సహకారాలు అందించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని మంత్రి తెలిపారు. కష్టకాలంలో బాధితులకు అండగా నిలవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని కాటా శ్రీనివాస్‌గౌడ్ పేర్కొన్నారు. బాధితుల ఆరోగ్య పరిస్థితిపై ఎప్పటికప్పుడు సమాచారం తెలుసుకుంటామని తెలిపారు. ఆయన వెంట మార్కెట్ కమిటీ చైర్మన్ శివానందం తదితరులు ఉన్నారు.






# మూల్యాంకనంలో నాణ్యతకు ప్రాధాన్యం ఇవ్వాలి

మొదటిపేజీ తరువాయి

**కల్వేర్. 3.అక్టోబర్. ప్రజా జ్యోతి,**

విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని సమాధాన పత్రాల మూల్యాంకనాన్ని నిష్పక్షపాతంగా, నిబంధనల మేరకు చేపట్టాలని ఎంఈవో బి. సురేష్ సూచించారు. శనివారం కల్వేర్ మండల వనరుల కేంద్రంలో కొనసాగుతున్న మూల్యాంకన ప్రక్రియను ఆయన పరిశీలించారు.ఈ సందర్భంగా మూల్యాంకనం జరుగుతున్న తీరును పరిశీలించిన ఎంఈవో, విద్యార్థుల సమాధానాలను క్షుణ్ణంగా పరిశీలించి ప్రతిభకు అనుగుణంగా మార్కులు కేటాయించాలని ఉపాధ్యాయులకు సూచించారు. మూల్యాంకనం పూర్తయిన అనంతరం మార్కులను ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని ఆదేశించారు.మూల్యాంకన కేంద్రంలో మండలంలోని వివిధ పాఠశాలలకు చెందిన ఉపాధ్యాయులు విధులు నిర్వహిస్తున్నారు. ఈ ప్రక్రియలో పారదర్శకత, ఖచ్చితత్వం పాటించాలని ఎంఈవో సురేష్ స్పష్టం చేశారు.



# చాకరిమెట్ల ఆంజనేయ స్వామిని దర్శించుకున్న రాజిత రెడ్డి

**శివ్వంపేట ప్రజాజ్యోతి అక్టోబర్ 03:**

చాకరిమెట్ల స్వయంభూ శ్రీ సహకార ఆంజనేయ స్వామి దేవస్థానంలో ఆధ్యాత్మిక సందడి నెలకొంది.మాజీ సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ ఆర్.సుభాష్ రెడ్డి సతీమణి ఆర్.రాజిత రెడ్డి కుటుంబ సభ్యులు, బంధువులతో కలిసి స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా దేవస్థాన ఫౌండర్ ట్రస్టీ చైర్మన్ బి.ఆంజనేయ శర్మ రాజిత రెడ్డి కుటుంబ సభ్యులకు తీర్థప్రసాదాలు అందజేసి వేద ఆశీర్వచనం చేశారు.ఆలయ అర్చకులు, కార్యనిర్వహణాధికారి సార శ్రీనివాస్ రాజిత రెడ్డిని శాలువాతో సత్కరించి స్వామివారి ప్రసాదాలు అందజేశారు.అనంతరం కుటుంబ సభ్యులు ఆలయ ప్రాంగణాన్ని సందర్శించి స్వామివారి ఆశీస్సులు పొందారు.



# గురు పీఠంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన రజిత రెడ్డి

**శివ్వంపేట ప్రజాజ్యోతి అక్టోబర్ 03:**

శివ్వంపేట మండలం గూడూరు గ్రామంలోని శ్రీ దత్తాత్రేయ మహాస్వామి పంచాయతనం పంచవటి,శ్రీ షిర్డీ సాయిబాబా ఆలయంలో విశ్రాంత సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ ఆర్.సుభాష్ రెడ్డి సతీమణి రజిత రెడ్డి కుటుంబ సభ్యులతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా దత్తాత్రేయ స్వామివారికి,శ్రీ షిర్డీ సాయిబాబాకు అర్చనలు నిర్వహించి తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఆలయంలోని ఆధ్యాత్మిక వాతావరణం ఎంతో ఆహ్లాదకరంగా ఉందని రజిత తెలిపారు.అనంతరం శ్రీ గురుపీఠం ఆధ్వర్యంలో రజిత రెడ్డితో పాటు కుటుంబ సభ్యులను మెమెంటోలు,బాబా శాలువాలతో సత్కరించారు.ఈ కార్యక్రమంలో ఆలయ నిర్వాహకులు, అర్చకులు, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.



# చాకరిమెట్ల ఆంజనేయ స్వామికి విశేష అలంకరణ

## శనివారం సందర్భంగా ప్రత్యేక పూజలు..

## పెద్ద ఎత్తున స్వామివారిని దర్శించుకున్న భక్తులు

**శివ్వంపేట ప్రజాజ్యోతి అక్టోబర్ 03:**



శివ్వంపేట మండలం చిన్న గొట్టిముక్కుల గ్రామ శివారులో గల చాకరిమెట్ల స్వయంభూ శ్రీ సహకార ఆంజనేయ స్వామి దేవస్థానంలో శనివారం సందర్భంగా స్వామివారికి ప్రత్యేక పూజలు,విశేష అలం కరణలు నిర్వహించారు. ఆలయ పంతులు రాజ ప్రభు శర్మ ఆధ్వర్యంలో స్వామివారిని సింధూర తామర,కృష్ణ తులసి, అమలక,శమ్మీ తదితర వృక్ష పత్రాలతో ప్రత్యేకంగా అలంకరించారు.అనంతరం స్వామివారికి అర్చనలు,అభిషేకాలు నిర్వహించి భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు.ఈ సందర్భంగా ఆలయ ఫౌండర్,చైర్మన్ ఆంజనేయ శర్మ,రాజ ప్రభు శర్మ మాట్లాడుతూ.. ఆంజనేయ స్వామివారి భక్తి,మహిమను గుర్తుచేస్తూ విమాన ప్రమాద సమయంలో చోటుచేసుకున్న ఓ సంఘటనను వివరించారు. విమాన సంఘటనలో కెప్టెన్ స్మిత్ మచ్చార్ 174 మంది ప్రయాణికుల ప్రాణాలను కాపాడిన సందర్భంలో హనుమాన్ చాలీసాను స్మరించుకున్నట్లు ఆయన తెలిపారు.ఆ సమయంలో తనకు ఆంజనేయ స్వామివారి పట్ల ఉన్న విశ్వాసాన్ని కెప్టెన్ స్మిత్ మచ్చార్ గుర్తుచేసుకున్నారని ఆంజనేయ శర్మ,రాజ ప్రభు శర్మ పేర్కొన్నారు.శనివారం సందర్భంగా స్వామివారిని దర్శించుకునేందుకు భక్తులు అధిక సంఖ్యలో ఆలయానికి తరలివచ్చారు.ప్రత్యేక అలంకరణలో కొలువుదీరిన శ్రీ సహకార ఆంజనేయ స్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు స్వీకరించారు.ఆలయ ప్రాంగణం భక్తుల సందడితో ఆధ్యాత్మిక వాతావరణాన్ని సంతరించుకుంది.

# సేంద్రీయ పద్ధతులతో అధిక దిగుబడులు సాధించాలి

## -రైతులకు శెనగ, తెల్ల కుసుమ విత్తనాల పంపిణీ

**నారాయణఖేడ్, అక్టోబర్ 3, ప్రజాజ్యోతి:**





నూతన వ్యవసాయ విధానాలను అవలంబిస్తూ సేంద్రీయ పద్ధతులను పాటించి రైతులు అధిక దిగుబడులు సాధించాలని నారాయణఖేడ్ ఆత్మ కమిటీ చైర్మన్ శ్రీ వినోద్ పాటిల్ సూచించారు. శనివారం నాగల్గిద్ద మండలంలోని రైతు వేదికలో నారాయణఖేడ్ ఆత్మ కమిటీ ఆధ్వర్యంలో యాసంగి సీజన్‌లో సాగు చేసే శెనగ, తెల్ల కుసుమ పంటల విత్తనాలను రైతులకు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆత్మ కమిటీ చైర్మన్ వినోద్ పాటిల్ మాట్లాడుతూ..రైతులకు మేలు చేసే కార్యక్రమాలను నిర్వహించడంలో తాము ఎల్లప్పుడూ ముందుంటామని తెలిపారు. వ్యవసాయ రంగంలో అందుబాటులో ఉన్న ఆధునిక సాంకేతిక పద్ధతులను రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. సేంద్రీయ విధానాలతో సాగు చేపట్టి పంట దిగుబడులను పెంచుకోవడంతో పాటు నాణ్యమైన ఉత్పత్తులను సాధించాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ సహాయ వ్యవసాయ సంచాలకులు ఏడీఏ ప్రవీణ్ చారి, ఆత్మ డైరెక్టర్ శ్రీకాంత్ స్వామి, ఏఈఓలు, వివిధ గ్రామాల సర్పంచులు, రైతులు పాల్గొన్నారు.

# ఇంచార్జ్ ఏడీఏగా ప్రవీణ్ చారీ బాధ్యతల స్వీకరణ

**నారాయణఖేడ్, అక్టోబర్ 3, ప్రజాజ్యోతి:**



నారాయణఖేడ్ ఇంచార్జ్ వ్యవసాయ సహాయ సంచాలకులు ఏడీఏగా ప్రవీణ్ చారీ శనివారం బాధ్యతలు స్వీకరించారు. ప్రస్తుతం నాగల్‌గిద్ద మండల వ్యవసాయ అధికారిగా ఎంఏఓ విధులు నిర్వహిస్తున్న ఆయనకు అదనపు బాధ్యతలను అప్పగించడంతో నారాయణఖేడ్ ఏడీఏగా బాధ్యతలు చేపట్టారు.ఈ సందర్భంగా ప్రవీణ్ చారీ మాట్లాడుతూ..నారాయణఖేడ్ డివిజన్ పరిధిలో రైతులకు వ్యవసాయ శాఖ ద్వారా అందుతున్న సేవలు, ప్రభుత్వ పథకాలు సమర్థవంతంగా అమలు జరిగేలా కృషి చేస్తానని తెలిపారు. వ్యవసాయ రంగ అభివృద్ధికి అధికారులు, సిబ్బంది, రైతులు సమన్వయంతో పనిచేయాల్సిన అవసరం ఉందన్నారు. తన విధుల నిర్వహణలో ప్రతి ఒక్కరి సహాయ సహకారాలు అందించాలని కోరారు. నూతనంగా బాధ్యతలు స్వీకరించిన ప్రవీణ్ చారీకి వ్యవసాయ శాఖ అధికారులు, సిబ్బంది శుభాకాంక్షలు తెలిపారు.

# ఐసీడీఎస్ ఆధ్వర్యంలో పోషణ ఛాంపియన్ కార్యక్రమం

నర్సాపూర్ 3అక్టోబర్ (ప్రజాజ్యోతి)



నియోజకవర్గంలోని శనివారం నాడు నర్సాపూర్, శివంపేట, చిలిపిచేడు, కౌడిపల్లి మండలాలకు చెందిన అంగన్‌వాడీ టీచర్లు, ఆశా కార్యకర్తలు, పంచాయతీ కార్యదర్శులు, ఐకేపీ సిబ్బందితో ఐసీడీఎస్ ఆధ్వర్యంలో పోషణ ఛాంపియన్ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో నర్సాపూర్ మున్సిపల్ చైర్ పర్సన్ లక్ష్మీ రాజు యాదవ్ పాల్గొని తాను మాట్లాడుతూ గ్రామాభివృద్ధి కోసం వివిధ శాఖలలో పనిచేస్తున్న సిబ్బంది అందిస్తున్న సేవలను అభినందిస్తూ, గ్రామాల్లో ప్రజల ఆరోగ్యం, పోషణ, అభివృద్ధి కోసం కృషి చేస్తున్న వారందరూ పోషణ ఛాంపియన్లని కొనియాడారు. ముఖ్యంగా "ఆరోగ్యమే మహాభాగ్యం" అని, ఆరోగ్యంపై ప్రతి ఒక్కరూ ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. తధానంతరం నర్సాపూర్ సీడీపీవో హేమా భార్గవి మాట్లాడుతూ, గ్రామాభివృద్ధికి ప్రతి ఒక్కరి సహకారం ఎంతో అవసరమని తెలిపారు. గ్రామాల్లో పనిచేస్తున్న అన్ని శాఖల సిబ్బంది సమన్వయంతో పనిచేసినప్పుడే ఆరోగ్యవంతమైన గ్రామాలుగా తీర్చిదిద్దగలమని పేర్కొన్నారు. అంగన్‌వాడీ కేంద్రాల్లో అమలవుతున్న ఆరోగ్యలక్ష్మి పథకం ద్వారా గర్భిణులు, బాలింతలకు పోషకాహారం అందించడంతో పాటు, అంగన్‌వాడీ కేంద్రాల ఆవరణలో ఏర్పాటు చేసుకున్న కిచెన్ గార్డెన్లలో పండించిన ఆకుకూరలు, కూరగాయలను ఆహారంలో భాగంగా వినియోగించాలని సూచించారు. సేంద్రీయ పద్ధతుల్లో పండించిన ఆకుకూరలు, కూరగాయలతో పోషక విలువలు కలిగిన ఆహారాన్ని తయారుచేసి అందించడం ద్వారా తల్లులు, పిల్లల ఆరోగ్యాన్ని మెరుగుపరచవచ్చని తెలిపారు. ఆరోగ్యవంతమైన భవిష్యత్ తరాన్ని నిర్మించడంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని తెలిపారు. ఈ కార్యక్రమానికి హాజరైన ఎన్జీవో ప్రతినిధి సునీత రాకేష్ గారు మాట్లాడుతూ, ప్రతి

# ప్రాణాలను కాపాడిన పైలట్‌కు రావి ఆకుపై వినూత్న గౌరవం

నారాయణఖేడ్, అక్టోబర్ 3, ప్రజాజ్యోతి:

విమానంలో అత్యంత క్లిష్ట పరిస్థితుల్లో ధైర్యంగా వ్యవహరించి ప్రాణాలను కాపాడిన కెప్టెన్ స్మిత్ మచ్చర్‌కు నారాయణఖేడ్‌కు చెందిన లీఫ్ ఆర్టిస్ట్ శివకుమార్ వినూత్నంగా గౌరవం తెలిపారు. కెప్టెన్ స్మిత్ మచ్చర్ చిత్రాన్ని రావి ఆకుపై చేతితో లీఫ్ కటింగ్ ఆర్ట్‌గా రూపొందించి, ఈ కళాకృతిని ఆయనకు అంకితం చేశారు. ఈ సందర్భంగా శివకుమార్ మాట్లాడుతూ.. ఆయన ధైర్యం నన్ను ఎంతో ప్రభావితం చేసింది. నా కళ ద్వారా ఆయనకు గౌరవం తెలియ జేయాలనిపించింది. ఆయన త్వరగా కోలుకుని ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకుంటున్నాను అని తెలిపారు.



# ఐఎన్ టియుసి కార్మిక విభాగం జాతీయ ఉపాధ్యక్షుడిగా కొత్తూర్ సురేందర్

- నియామక పత్రాన్ని అందించిన జాతీయ అధ్యక్షులు అంబటి కృష్ణ మూర్తి
- కార్మిక విభాగాన్ని పటిష్టం చెయ్యడమే ధ్యేయంగా పని చేస్తాను : సురేందర్

జహీరాబాద్, అక్టోబర్ 03( ప్రజా జ్యోతి న్యూస్ )




ఇండియన్ నేషనల్ ట్రేడ్ యూని యన్ కాంగ్రెస్ ఐఎన్ టియుసి (×చీఖజ) నీ బలోపేతం చెయ్యాలనే లక్ష్యంతో ట్రేడ్ యూనియన్ లో పలు పోస్టులను భర్తీ చేశారు. జహిరాబాద్ నియోజక వర్గనికి చెందిన కాంగ్రెస్ నాయకులు కొత్తూర్ సురేందర్ కీ ఐఎన్టియుసి లో రాష్ట్ర స్థాయి ప్రాతినిధ్యం కల్పిస్తూ తెలంగాణా రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా నియమిస్తూ జాతీయ అధ్యక్షులు అంబటి కృష్ణ మూర్తి నియామక పత్రాన్ని అందిస్తూ ఉత్తర్వు లను జారీ చేశారు. ఈ యొక్క నియామకం తక్షణమే అమలలోకి వస్తుందని ఉత్తర్వుల్లో పేర్కొంటూ కాంగ్రెస్ పార్టీకి అనుభంద కార్మిక విభాగం అయినా ఐఎన్టియుసి మరింత బలోపేతం చెయ్యాలని ఆదేశించారు. ఈ సందర్భంగా నూతనంగా రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా నియామక మైన కొత్తూర్ సురేందర్ మాట్లాడుతూ... జహిరాబాద్ ప్రాంతానికి చెందిన నాకు ట్రేడ్ యూనియన్ జాతీయ అధ్యక్షులు అంబటి కృష్ణ మూర్తి, న్యాయ సలహా దారులు జంబూల నర్సింహా రెడ్డి, జాతీయ ఉపాధ్యక్షు లు మ్యాతారి ప్రవీణ్ లు నన్ను నమ్మి ఇంత పెద్ద బాధ్యతను అప్పగించడన్ని చాలా గౌరవంగా భావిస్తు అన్నీ వర్గాల వారి కోసం ముందు ముందు కార్మికులతో కలిసి ఐఎన్ టి యుసి యూనియన్ బలోపేతం కోసం మరింత కష్టపడి పని చేస్తానని అన్నారు. రాబోయే రోజుల్లో ట్రేడ్ యూనియన్ ను మరింత బలోపేతం చేసేందుకు రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గ స్థాయి కమిటీలను నియమిస్తా మని తెలిపారు.

# మండల కాంగ్రెస్ అధ్యక్షుడిగా పట్లోల కేదార్నాథ్ పాటిల్

రాయికోడ్ అక్టోబర్ 03 (ప్రజా జ్యోతి):

రాయికోడ్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా పట్లోల కేదార్నాథ్ పాటిల్ ఎంపికయ్యారు. ఈ మేరకు తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు బి. మహేష్ కుమార్ గౌడ్ ఉత్తర్వులు జారీ చేశారు. మండల కాంగ్రెస్ అధ్యక్షుడిగా కేదార్నాథ్ పాటిల్ ఎంపిక కావడంతో మండల కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు,అభిమానులు ఆయనను అభినందించారు. పార్టీని గ్రామస్థాయిలో మరింత బలోపేతం చేసేందుకు కృషి చేయాలని ఆకాంక్షించారు.



# కెనాల్‌లో బ్లాస్టింగ్ పనులు..

## మిషన్ భగీరథ నీటి సరఫరాకు అంతరాయం

రాయికోడ్ అక్టోబర్ 03 (ప్రజా జ్యోతి) :



పంపాడ్ ఇంటేక్ వెల్ సమీపంలోని కెనాల్‌లో బ్లాస్టింగ్ పనులు జరుగుతున్న నేపథ్యంలో మిషన్ భగీరథ మంచినీటి సరఫరాకు అంతరాయం ఏర్పడనుందని అధికారులు తెలిపారు. రాయికోడ్ మండలంలోని 33 గ్రామాలు, మునిపల్లి మండలంలోని 8 గ్రామాలు, జరాసంఘం మండలంలోని 2 గ్రామాల ప్రజలు ఈ విషయాన్ని గమనించాలని సూచించారు. బ్లాస్టింగ్ పనుల కారణంగా నీటి సరఫరాలో తాత్కాలిక అంతరాయం ఏర్పడే అవకాశం ఉన్నందున ప్రజలు ముందస్తుగా తగినంత నీటిని నిల్వ చేసుకోవాలని కోరారు. పనులు పూర్తయ్యే వరకు ప్రజలు సహకరించాలని మిషన్ భగీరథ అధికారులు విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు మిషన్ భగీరథ ఏఈ అనిల్ కుమార్ ప్రకటన విడుదల చేశారు.

# 365 రోజులు రోడ్లపై మురికి మున్సిపల్ కార్యాలయం ఉన్నది దేనికి

## - జహీరాబాద్ పట్టణంలోని గొప్ప గొప్ప నాయకులు పెద్దపెద్ద అధికారులు తిరిగాడేది

## - రోడ్డుపైనే కనీసం సుమోటోగానైనా పురపాలక సంఘంపై కేసు రిజిస్టర్ చేయరు

## - జాగో తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు పి. రాములు నేత

**జహీరాబాద్, అక్టోబర్ 03 ( ప్రజా జ్యోతి న్యూస్ )**

పట్టణంలో పారిశుద్ధ్యం లోపించి రోడ్లపై మురికి నీంఏ చేరుకొని సామాన్య ప్రజలకు రాకపోకలకు చాలా ఇబ్బందిగా తయారైంది. కొన్ని సందర్భాల్లో ప్రజలు మురికిని తప్పించుకొని వెళ్లే క్రమంలో ప్రమాదాల బారిన పడి గాయాల పాలు అవుతున్నారు. పురపాలక సంఘంలో వందకు పైగా పారిశుద్ధ్య కార్మికులు ఉన్నప్పటి కీ జహీరాబాద్ పట్టణంలో ఎక్కడ చూసినా చిత్తు కాగితాలు చెత్తకుప్ప లతో వీధి పశు వులు వీధి కుక్కలతోని రోడ్లపై మురికి నీరు చేరి మురికి కాలువ లలో మురికి పేరుకు పోయి విపరీతమైన దోమలు దీని మూలంగా ప్రజలు ఎంతో మంది డెంగు మలేరియా మొదలగు వ్యాధులతోని ఆస్పత్రుల పాలవు తున్నారు వాడల్లో నివసించే చిన్న పిల్లలకు అనేక రకాల వ్యాధులు సోకి తీవ్ర ఇబ్బందులకు గురవు తున్నారు. ఇలాంటి పరిస్థితుల్లో కనీసం మున్సిపాలిటీ సిబ్బంది పట్టించుకునే పరిస్థితి లేదు ఇక్కడ చూస్తున్న దృశ్యం జహీరాబాద్ పట్టణంలోని మోహన్ థియేటర్ దగ్గర ప్రతిరోజు కనిపిస్తుంది ఈ దృశ్యాన్ని ప్రతిరోజు వార్డు మెంబర్ కాడి నుండి జహీరాబాద్ శాసన శాసన సభ్యుని వరకు విలేజ్ రెవెన్యూ ఆఫీసర్ నుండి రెవిన్యూ డివిజనల్ ఆఫీసర్ వరకు పురపాలక సంఘం పారిశుద్ధ్య సిబ్బంది కాడి నుండి పురపాలక సంఘం కమిషనర్ వరకు ప్రతిరోజు చూస్తున్న పట్టించుకునే పరిస్థితి లేదు ఇది ఎక్కడో ఈ దృశ్యం మారుమూల పల్లెటూరులో అంటే కనీసం అధికారులకు గాని నాయకు లకు గాని తెలవలేదు అని అనుకో వచ్చు కోట్ల రూపాయల జనరల్ ఫండ్ నిధులున్న పురపాలక సంఘం పరిధిలోనిది ఈ దారి గుండా ప్రతిరోజు అనేక మంది విద్యావంతులు, విద్యార్థులు కళాశాలల ఉపాధ్యాయులు తిరుగాడుతూ ఈ మురికిని భరిస్తున్నారు. తప్ప ఒక అడుగు ముందుకు వేసి కనీసం పురపాలక సంఘం అధికారులకు తమ వంతు బాధ్యతగా కూడా ఎవరు తెలియజేయడం లేదు సమాజం ఇలా సమస్యలను భరించడానికి తయారై పోయింది కనీసం అధికారు లు తమరైన ప్రజల పక్షాన నిలిచి ఇలాంటి పరిస్థితు లను దూరం చేసి ప్రజలను అనారోగ్యాలు దుర్వాసనల నుండి కాపడవలసిందిగా జహీరాబాద్ ప్రజల పక్షాన జాగో తెలంగాణ కోరడ



మైనది.

# అంగన్‌వాడీ కేంద్రాల్లో పౌష్టికాహారంపై ప్రత్యేక దృష్టి

## పిల్లల ఆరోగ్యం, కంటి దృష్టి, వినికిడి లోపాలను ముందుగానే గుర్తించాలి

## : ప్రైమరీ హెల్త్ సెంటర్ డాక్టర్ జెబా శామీన్







**కల్హేర్, అక్టోబర్ 3, ప్రజాజ్యోతి:**

పిల్లల ఆరోగ్య పరిరక్షణలో పౌష్టికాహారం, పరిశుభ్రత, ఆరోగ్య పర్యవేక్షణ ఎంతో కీలకమని డాక్టర్ జెబా అన్నారు. శనివారం మహాదేవపల్లి, మాసన్‌పల్లి గ్రామాల్లోని అంగన్‌వాడీ కేంద్రాలు, ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలను ఆమె సందర్శించి పిల్లలకు అందుతున్న ఆహారం, పరిసరాలు, ప్రాంగణాలను పరిశీలించారు.

ఈ సందర్భంగా పిల్లలకు అందిస్తున్న పౌష్టికాహారం నాణ్యత, పోషక విలువలపై ఆమె ఆరా తీశారు. ప్రతి చిన్నారి ఆరోగ్యం, నడవడి, కదలికలు, చూపు, వినికిడి తదితర అంశాలను అంగన్‌వాడీ సిబ్బంది ఎప్పటికప్పుడు గమనించాలని సూచించారు. పిల్లల్లో కంటి చూపు లోపం, విటమిన్ లోపం, వినికిడి సమస్యలు లేదా ఇతర ఆరోగ్య సమస్యలను తొలిదశలోనే గుర్తించి తల్లిదండ్రులకు తెలియజేయాలని చెప్పారు.ఏదైనా ఆరోగ్య సమస్య గుర్తించినట్లయితే సమీపంలోని ప్రభుత్వ ఆసుపత్రిని సంప్రదించి వైద్యుల సూచనలు, సలహాలు తీసుకోవాలని తల్లిదండ్రులకు సూచించారు. పిల్లల ఆరోగ్యంపై నిర్లక్ష్యం చేయకుండా క్రమం తప్పకుండా ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలని కోరారు.అంగన్‌వాడీ కేంద్రాల్లో పిల్లలకు నాణ్యమైన పౌష్టికాహారం, ఆరోగ్య పరిరక్షణకు అవసరమైన సేవలు అందుతున్నాయని డాక్టర్ జెబా తెలిపారు. పిల్లల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని తల్లిదండ్రులు తమ చిన్నారులను తప్పనిసరిగా అంగన్‌వాడీ కేంద్రాల్లో చేర్పించాలని సూచించారు.అనంతరం మాసన్‌పల్లి ఉపకేంద్రం, కల్హేర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నిర్వహించిన అవుట్‌రీచ్ (యూఐపీ )సెషన్‌ను డాక్టర్ జెబా పర్యవేక్షించారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు, సహాయకులు,



మహాదేవపల్లి, మాసన్‌పల్లి గ్రామాలకు చెందిన సర్పంచులు, ఆరోగ్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రెసిడెన్షియల్ విద్యాసంస్థల్లో విద్యార్థుల భద్రత, సౌకర్యాలకు ప్రాధాన్యత

- పరిశుభ్రత, పౌష్టికాహారం, తాగునీరు, మౌలిక వసతులపై ప్రత్యేక దృష్టి సారించాలి
- అవసరమైన మరమ్మతులు, సదుపాయాల కోసం అంచనా ప్రతిపాదనలు వెంటనే సమర్పించాలి
- జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్









**సంగారెడ్డి ప్రజా జ్యోతి ప్రతినిధి :-**

ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ రెసిడెన్షియల్ విద్యాసంస్థల్లో విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు మెరుగైన వసతి, పరిశుభ్రమైన వాతావరణం, పౌష్టికాహారం, సురక్షితమైన తాగునీరు, అవసరమైన మౌలిక వసతులు అందుబాటులో ఉండేలా అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ ఆదేశించారు. శనివారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ రెసిడెన్షియల్ విద్యాసంస్థల్లో మౌలిక సదుపాయాలు, మరమ్మతుల అవసరాలు, విద్యార్థుల భద్రత తదితర అంశాలపై సంబంధిత అధికారులు, జిల్లా కోఆర్డినేటర్లు, ప్రిన్సిపాళ్లతో జిల్లా కలెక్టర్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థులు ఆరోగ్యకరమైన, పరిశుభ్రమైన, ఆహ్లాదకరమైన వాతావరణంలో విద్యను అభ్యసించేలా రెసిడెన్షియల్ పాఠశాలల ప్రిన్సిపాళ్లు ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. ప్రభుత్వం నిర్దేశించిన మెనూ ప్రకారం విద్యార్థులకు నాణ్యమైన, పౌష్టికాహారం అందించాలని, ఆహారం తయారీ, నిల్వ, పంపిణీలో పరిశుభ్రత ప్రమాణాలను తప్పనిసరిగా పాటించాలని ఆదేశించారు. విద్యార్థులకు స్వచ్ఛమైన, సురక్షితమైన తాగునీరు నిరంతరం అందుబాటులో ఉండేలా చూడాలని తెలిపారు. అలాగే వసతి గృహాల్లో తగిన గాలి, వెలుతురు ఉండేలా చర్యలు తీసుకోవాలని, విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా ప్రతి గదిలో అవసరమైన ఫ్యాన్లు, లైట్లు ఏర్పాటు చేయాలని సూచించారు. మరుగుదొడ్లు, స్నానపు గదులు, తాగునీటి సదుపాయాలు సక్రమంగా ఉండాలని తెలిపారు. ముఖ్యంగా బాలికల వసతి గృహాల్లో మరుగుదొడ్లు, స్నానపు గదులు, తలుపులు, రన్నింగ్ వాటర్ తదితర సదుపాయాలు తప్పనిసరిగా ఉండేలా చూడాలని కలెక్టర్ ఆదేశించారు. అవసరమయ్యే పనులకు సంబంధించి పూర్తి వివరాలతో అంచనా ప్రతిపాదనలు వెంటనే సమర్పించాలని ప్రిన్సిపాళ్లు, జిల్లా కోఆర్డినేటర్లను ఆదేశించారు. విద్యార్థులు రాత్రి వేళల్లో కూడా సురక్షితంగా సంచరించేలా రెసిడెన్షియల్ పాఠశాలల క్యాంపస్ పరిసరాల్లో తగిన లైటింగ్ ఏర్పాటు చేయాలని సూచించారు. విద్యార్థులు సౌకర్యవంతంగా చదువుకునేలా, విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి అనుకూలమైన వాతావరణాన్ని కల్పించాలని సూచించారు. ఈ సమావేశంలో జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ అధికారి జగదీష్, సాంఘిక సంక్షేమ శాఖ డీడీ అఖిలేష్ రెడ్డి, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ రెసిడెన్షియల్ విద్యాసంస్థల జిల్లా కోఆర్డినేటర్లు, ప్రిన్సిపాళ్లు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## అనంతగిరి బస్సు ప్రమాద బాధితులకు ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి అండ

-బాధితుల చికిత్స కోసం రూ.2 లక్షలు చెల్లింపు.. వైద్య ఖర్చులు భరిస్తానని హామీ

**పటాన్ చెరు(ప్రజాజ్యోతి)**





అనంతగిరి బస్సు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి వికారాబాద్‌లోని ఈషా ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న పటాన్ చెరు మండలం క్యాసారం గ్రామానికి చెందిన క్షతగాత్రులను పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి పరామర్శించారు. వైద్యులతో మాట్లాడి.. వారి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని, వారికి ధైర్యం చెప్పారు. బాధితులకు మెరుగైన వైద్యం అందించేందుకు ఆసుపత్రి యాజమాన్యానికి రూ. 2 లక్షల మొత్తాన్ని చెల్లించారు. క్షతగాత్రులు పూర్తిగా కోలుకునే వరకు అవసరమైన వైద్య సేవలు అందించాలని, వారిని కంటికి రెప్పలా చూసుకోవాలని ఎమ్మెల్యే వైద్యులకు సూచించారు. అవసరమైన వైద్య ఖర్చులను తానే భరిస్తానని బాధిత కుటుంబాలకు ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. ప్రమాదంలో గాయపడిన వారికి అండగా నిలుస్తామని, వారికి అవసరమైన సహాయ సహకారాలు అందించేందుకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటామని తెలిపారు. ఈ సందర్భంగా బాధితులు, వారి కుటుంబ సభ్యులకు మనోధైర్యం కల్పిస్తూ, త్వరగా కోలుకోవాలని ఎమ్మెల్యే ఆకాంక్షించారు.

## గడ్డపోతారం కాంగ్రెస్ ఎస్సీ సెల్ అధ్యక్షుడిగా సుమ్ము మహేందర్

-పార్టీ బలోపేతానికి కృషి చేస్తా..

**జిన్నారం(ప్రజాజ్యోతి)**



గడ్డపోతారం మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షుడిగా ఖాజిపల్లి గ్రామానికి చెందిన సుమ్ము మహేందర్ నియమితులయ్యారు. ఇటీవల జరిగిన మున్సిపాలిటీ ఎన్నికల్లో 5వ వార్డు నుంచి కౌన్సిలర్‌గా పోటీ చేసిన ఆయనకు పార్టీ సీనియర్ నాయకుల సూచన మేరకు ఈ బాధ్యతలు అప్పగించినట్లు పార్టీ నాయకులు తెలిపారు.

### నాయకత్వం నాపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటా

ఎస్సీ సెల్ అధ్యక్షుడిగా తనకు అవకాశం కల్పించిన పార్టీ సీనియర్ నాయకులకు, తన నియామకానికి సహకరించిన నాయకులు, కార్య కర్తలకు సుమ్ము మహేందర్ కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ తనకు అప్పగించిన బాధ్యతలను సమర్థ వంతంగా నిర్వహిస్తూ, కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని పేర్కొన్నారు. క్షేత్రస్థాయిలో కార్యకర్తలకు అందుబాటులో ఉంటూ, ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను నాయకుల దృష్టికి తీసుకెళ్లి వాటి పరిష్కారానికి కృషి చేస్తానని చెప్పారు.

### ఎస్సీ వర్గాల అభ్యున్నతికి కృషి

ఎస్సీ సెల్ ద్వారా ఎస్సీ వర్గాల ప్రజల సమస్యలను గుర్తించి, వారి అభ్యున్నతికి కృషి చేస్తానని మహేందర్ తెలిపారు. పార్టీ సిద్ధాంతాలు, ఆశయాలకు అనుగుణంగా ముందుకు సాగుతూ, ప్రజలకు సేవ చేయడమే తన ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు. గ్రామస్థాయిలో పార్టీ కార్యకలాపాలను విస్తృతం చేయడంతో పాటు, నాయకులు, కార్యకర్తల సమన్వయంతో ప్రజలకు మరింత చేరువవుతానని తెలిపారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ అధ్యక్షుడు శ్రీకాంత్ రెడ్డి, మాజీ ఎంపీపీ రవీందర్ గౌడ్, మాజీ వైస్ ఎంపీపీ గంగు రమేష్,నరేందర్ గౌడ్, పట్నం శీను, ఎర్రవల్లి ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు

# ఏఐతో మధుమేహ అంచనాపై పరిశోధనకు పీహెచ్‌డీ

## -98.98 శాతం అంచనా కచ్చితత్వంతో హైబ్రిడ్ డీప్ ఎన్‌సెంబుల్ నెట్‌వర్క్ అభివృద్ధి

**పటాన్ చెరు(ప్రజాజ్యోతి)**

కృత్రిమ మేధ (ఏఐ) ఆధారిత మధుమేహ ప్రమాద అంచనాపై పరిశోధన చేసిన గీతం స్కూల్ ఆఫ్ టెక్నాలజీ, ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజినీరింగ్ విభాగం అధ్యాపకుడు సంతోష్ కుమార్ బెజుగం పీహెచ్‌డీ పట్టాకు అర్హత సాధించారు. 'రోగి సహాయం కోసం హైబ్రిడ్ డీప్ ఎన్‌సెంబుల్ నెట్‌వర్క్‌ను ఉపయోగించి మధుమేహ అంచనా' అంశంపై పరిశోధన చేసి సిద్ధాంత వ్యాసాన్ని సమర్పిం చారు.గీతం స్కూల్ ఆఫ్ కోర్ ఇంజినీరింగ్ ఈఈసీఈ విభాగం అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ వి.జ్యోతి మార్గదర్శకత్వంలో ఈ పరిశోధన కొనసాగింది. ముందస్తుగా మధుమేహం వచ్చే ప్రమాదాన్ని అంచనా వేయగల తెలివైన, విశ్వసనీయమైన ఫ్రేమ్‌వర్క్‌ను అభివృద్ధి చేయడమే పరిశోధన ప్రధాన ఉద్దేశమని తెలిపారు.రోగుల ఆరోగ్య డేటాలోని సంక్లిష్ట నమూనాలను గుర్తించేందుకు వివిధ అభ్యాస విధానాలను సమన్వయం చేస్తూ ఆప్టిమైజ్డ్ సీరియల్ కాస్కేడెడ్ కన్వల్యూషనల్ ఎన్‌సెంబుల్ నెట్‌వర్క్ ను రూపొందించినట్లు వెల్లడించారు. ప్రతిపాదిత విధానం ప్రయోగాత్మకంగా సుమారు 98.98 శాతం అంచనా కచ్చితత్వాన్ని సాధించినట్లు పేర్కొన్నారు. ముందస్తు ప్రమాద గుర్తింపు, ఏఐ ఆధారిత రోగి సహాయంలో ఈ సాంకేతికతకు ఉపయోగకరమైన అవకాశాలు ఉన్నాయని తెలిపారు.క్లినికల్ నిర్ణయ మద్దతు వ్యవస్థలు, ధరించగలిగే ఆరోగ్య సాంకేతికతలు, స్మార్ట్ హెల్త్‌కేర్ వ్యవస్థల్లో భవిష్యత్ వినియోగానికి ఈ పరిశోధన పునాదిగా నిలిచే అవకాశం ఉందన్నారు.సంతోష్ కుమార్ పీహెచ్‌డీకి అర్హత సాధించడంపై గీతం హైదరాబాద్ అదనపు ఉపకులపతి ప్రొఫెసర్ డి.ఎస్.రావు, రెసిడెంట్ డైరెక్టర్ డీవీవీఎస్ఆర్ వర్మ, ఈఈసీఈ విభాగాధిపతి ప్రొఫెసర్ ఆర్.ఎం.ప్రశాంత్‌తో పాటు పలువురు విభాగాధిపతులు, అధ్యాపకులు, సిబ్బంది అభినందించారు.



# నీటి సమస్యపై రాస్తారోకో

**రాయికోడ్ అక్టోబర్ 03 (ప్రజాజ్యోతి) :**

మండలంలోని కుస్నూర్ గ్రామపంచాయతీ పరిధి చీమ్నపూర్ గ్రామంలో తాగునీటి సమస్య పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ మహిళలు శనివారం కడవలతో రోడ్డుపై రాస్తారోకో నిర్వహించారు.సర్పంచ్‌కు సమస్యను విన్నవించినా స్పందించలేదని గ్రామస్తులు ఆరోపించారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి దశరథ్ పాల్గొన్నారు.ఆయన ఎంపీడీవో షరీఫ్‌కు ఫోన్ చేసి సమస్యను వివరించడంతో వెంటనే ట్యాంకర్ ద్వారా నీటి సరఫరా ఏర్పాటు చేశారని తెలిపారు.గ్రామంలో శాశ్వత నీటి సమస్య పరిష్కారానికి వెంటనే బోరు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు.సమస్య పరిష్కరించకపోతే ఎంపీడీవో కార్యాలయం ముట్టడి చేస్తామని దశరథ్ హెచ్చరించారు.



# గుంతలు పూడ్చి.. ముళ్లపొదలు తొలగించి!

# వాహనదారుల భద్రతకు గౌర్రెకల్ సర్పంచ్ చర్యలు



**వట్పల్లి, అక్టోబర్ 03, (ప్రజాజ్యోతి):**

వర్షాలతో గుంతలమయమైన రహదారి.. మరోవైపు మూలమలుపుల వద్ద ముళ్లపొదలతో కొరవడిన దృశ్యమానత.. దీంతో వాహనదారులు ఎదుర్కొంటున్న ఇబ్బందులకు చెక్ పెట్టేలా గౌర్రెకల్ గ్రామపంచాయతీ చర్యలు చేపట్టింది. గౌర్రెకల్ గ్రామం నుంచి వట్టిపల్లి వరకు రహదారిపై ఏర్పడిన గుంతలను మట్టితో




పూడ్చడంతో పాటు రోడ్డుకు ఇరువైపులా పెరిగిన చెట్లు, ముళ్లపొదలను తొలగించే పనులను చేపట్టారు.వర్షాల కారణంగా రహదారిపై పెద్దఎత్తున గుంతలు ఏర్పడి వాహనాల రాకపోకలకు ఇబ్బందిగా మారాయి. దీనికి తోడు మూలమలుపుల వద్ద ముళ్లపొదలు పెరిగి ఎదురుగా వచ్చే వాహనాలు కనిపించక గతంలో పలుమార్లు ప్రమాదాలు చోటుచేసుకున్నాయి. ఈ పరిస్థితిని దృష్టిలో పెట్టుకుని గౌర్రెకల్ గ్రామ సర్పంచ్ తిరుపతి లింగారెడ్డి ఆధ్వర్యంలో ముందుగా రహదారిపై ఉన్న గుంతలను ట్రాక్టర్ ద్వారా మట్టితో పూడ్చి చదును చేసే పనులు చేపట్టారు.అదే సమయంలో నాగులపల్లి గ్రామ శివారు సరిహద్దు నుంచి వట్టిపల్లి వరకు రహదారికి ఇరువైపులా పెరిగిన చెట్లు, ముళ్లపొదలను తొలగించే కార్యక్రమాన్ని కూడా ప్రారంభించారు. దీంతో రహదారి వెడల్పు స్పష్టంగా కనిపించడంతో పాటు మూలమలుపుల వద్ద వాహనదారులకు దృశ్యమానత మెరుగుపడే అవకాశం ఉంది.రోడ్డు గుంతలు, ముళ్లపొదల సమస్యలను ఒకేసారి పరిష్కరించడంతో వాహనదారులకు ప్రయాణ భద్రత మెరుగుపడుతుందని స్థానికులు హర్షం వ్యక్తం

# జహీరాబాద్ బస్‌స్టాండ్‌లో మదర్ బేబీ బ్రెస్ట్ ఫీడింగ్ క్యాబిన్ ప్రారంభం

## - రచ్చన్నపేటలో ఘనంగా పోషణ్ మాహ్ కార్యక్రమం

**జహీరాబాద్, అక్టోబర్ 03(ప్రజా జ్యోతి న్యూస్)**

జహీరాబాద్ బస్‌స్టాండ్‌లో తల్లులు తమ శిశువులకు ప్రశాంతమైన, సురక్షితమైన వాతావరణంలో తల్లి పాలు అందించేందుకు ఏర్పాటు చేసిన బ్రెస్ట్ ఫీడింగ్ క్యాబిన్‌ను జిల్లా సంక్షేమ అధికారి మరియు మున్సిపల్ చైర్మన్ చేతుల మీదుగా ప్రారంభించారు. సందర్భంగా శిశువులకు తల్లిపాలు అందించడం వల్ల కలిగే ప్రయోజనాలు,శిశువు ఆరోగ్యకరమైన ఎదుగు దలలో తల్లిపాల ప్రాధాన్యత పై అవగాహన కల్పించారు. అనంతరం రచ్చన్న పేటలోని గౌరీ ప్యాలెస్‌లో పోషణ్ మాహ్ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా సంక్షేమ అధికారి లలితా కుమారి ముఖ్యఅతిథిగా హాజరై పోషకాహారం ప్రాధాన్యతపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా జిల్లా సంక్షేమ అధికారి మాట్లాడుతూ... గర్భిణీలు, బాలింతలు, చిన్నారులకు సమతుల్య మైన పోషకాహారం అందించడం అత్యంత కీలకమని తెలిపారు. ముఖ్యంగా శిశువు జీవితంలోని మొదటి 1,000 రోజులు ఆరోగ్యకరమైన భవిష్యత్తుకు పునాది వేస్తాయని, ఈ కాలంలో తల్లి మరియు బిడ్డకు సరైన పోషకాహారం, ఆరోగ్య సంరక్షణ



అందించాల్సిన అవసరం ఉందని వివరించారు. స్థానికంగా లభించే ఆకుకూరలు, కూరగాయలు, పప్పులు, చిరు ధాన్యాలు మరియు ఇతర పోషక విలువలు కలిగిన ఆహార పదార్థాలను రోజువారీ ఆహారంలో భాగంగా చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో భాగంగా స్థానికంగా లభించే వివిధ రకాల పోషకాహార పదార్థా లతో ప్రత్యేక ఆహార ప్రదర్శన ఏర్పాటు చేసి, వాటిలోని పోషక విలువలు మరియు ఆరోగ్య ప్రయోజనాలను వివరించారు."పోషకాహారం ఆరోగ్యకరమైన



కుటుంబం ఆరోగ్యకరమైన సమాజం" అనే సందేశాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లే లక్ష్యంతో పోషణ్ మాహ్ సందర్భంగా జిల్లాలో విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు నిర్వ హిస్తున్నట్లు అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిడిపిఓ సుశీల, జహీరాబాద్ ఎమ్మార్వో దశరథ్, జిల్లా కో ఆర్డినేటర్ పల్లవి, జహీరాబాద్ సెక్టార్ సూపర్ వైజర్లు, ఐసిడిఎస్ సిబ్బంది, బ్లాక్ కోఆర్డినేటర్, అంగన్‌వాడీ టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

# వర్షాలు పుష్కలంగా కురవాలని ప్రత్యేక ప్రార్థన

**నారాయణఖేడ్, అక్టోబర్ 3, ప్రజాజ్యోతి:**

వర్షాలు పుష్కలంగా కురిసి పాడిపంటలు సమృద్ధిగా పండాలని కోరుతూ ఈ నెల 4వ తేదీ అనగా ఆదివారం నారాయణఖేడ్ పట్టణంలోని ఈద్గా వద్ద ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించనున్నట్లు బాధ్యులు తెలిపారు. ఉదయం 7 గంటలకు నిర్వహించే ఈ ప్రత్యేక ప్రార్థనలకు ముస్లింలందరూ అధిక సంఖ్యలో పాల్గొనాలని వారు కోరారు. ఈ సందర్భంగా శనివారం నారాయణఖేడ్ మున్సిపల్ చైర్మన్ నగేష్ కుమార్ షెట్కార్, వైస్ చైర్మన్ దారం శంకర్ సహకారంతో, మున్సిపల్ కమిషనర్ వి.ప్రశాంతి ఆదేశాల మేరకు సిబ్బంది ఈద్గా పరిసర ప్రాంతాలను శుభ్రం చేశారు. ప్రార్థనలకు హాజరయ్యే ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పరిసరాలను పరిశు భ్రంగా ఉంచేలా చర్యలు చేపట్టారు. ఈ సందర్భంగా బాధ్యులు మాట్లాడుతూ..వర్షాలు సమృద్ధిగా కురిసి రైతులకు మేలు జరగాలని, ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని ప్రత్యేక ప్రార్థనలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు షారుక్ ఖాన్, సుబుర్, మహితాబ్, కోఆప్షన్ సభ్యులు మొహీత్, ఐలే హదీస్ జమీయత్ అధ్యక్షులు నయీమ్ (ఆసీఫ్) బాధ్యులు ఇషాక్ ఖాన్, మాజీ ఎంపీటీసీ రామకృష్ణ, పారిశుద్ధ్య అధికారి శ్రీను, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.





# సంగారెడ్డిలో వికాస్ ఒకేషనల్ జూనియర్ కళాశాలను ప్రారంభించిన మంత్రి దామోదర్ రాజనర్సింహ









**సంగారెడ్డి ప్రజా జ్యోతి ప్రతినిధి**

రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ సంగారెడ్డి పట్టణంలో వికాస్ ఒకేషనల్ జూనియర్ కళాశాల ను ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి దామోదర్ రాజనర్సింహ కళాశాలలోని ఒకేషనల్ ట్రైనింగ్ విభాగాలను పరిశీలించారు. కాలేజీలో కోర్సుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులతో ముఖాముఖి గా మాట్లాడారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విద్యా, వైద్య రంగాల అభివృద్ధికి ఎంతో ప్రాధాన్యత ఇస్తున్నామన్నారు.రాష్ట్రంలో విద్యార్థులకు స్కిల్ డెవలప్మెంట్ కోసం అవసరమైన శిక్షణ కార్యక్రమాలను నిర్వహిస్తున్నామన్నారు. ఐటిఐ లను ఆధునికరిస్తున్నామన్నారు. నర్సింగ్ విద్యార్థులకు వివిధ దేశాల్లో ఎన్నో అవకాశాలు ఉన్నాయన్నారు. నర్సింగ్ విద్యార్థులకు జర్మనీ, జపనీస్ లాంగ్వేజ్ లలో ప్రభుత్వం శిక్షణ ఇస్తున్నామన్నారు . విద్యార్థులు సాంకేతిక పరిజ్ఞానం, వృత్తి నైపుణ్యాన్ని, భాషా ప్రావీణ్యత ను పెంచుకొని తమ భవిష్యత్తును నిర్మించుకోవాలని మంత్రి దామోదర్ రాజనర్సింహ ఆకాంక్షించారు. ఆధునిక సౌకర్యాలతో ఒకేషనల్ కళాశాలను ఏర్పాటు చేసిన యాజమాన్యాన్ని అభినందించారు.

# ఎస్ఐ, కానిస్టేబుల్ అభ్యర్థులకు సంగారెడ్డి జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ సంయుక్త ఆధ్వర్యంలో ఉచిత కోచింగ్

-ఉచిత స్టడీ మెటీరియల్‌తో పాటు అనుభవజ్ఞులైన బోధనా సిబ్బందిచే శిక్షణ, ఫిజికల్ ట్రైనింగ్.

- అర్హత కలిగిన అభ్యర్థులు అక్టోబర్ 3 నుంచి 7 వరకు సమీప పోలీస్ స్టేషన్లలో దరఖాస్తు చేసుకోవాలి.

- ఎస్ఐ, కానిస్టేబుల్ అభ్యర్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి: జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్, ఐపీఎస్

**సంగారెడ్డి ప్రజా జ్యోతి ప్రతినిధి :**

పోలీసు ఉద్యోగాల కోసం సన్నద్ధమవుతున్న ఎస్ఐ, కానిస్టేబుల్ అభ్యర్థులకు జిల్లా కలెక్టర్ ప్రీతిక్ జైన్ ఐఏఎస్, జిల్లా పోలీసు శాఖ ఆధ్వర్యంలో ఉచిత కోచింగ్ కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్, ఐపీఎస్ తెలిపారు.జిల్లా వ్యాప్తంగా సంగారెడ్డి, జహీరాబాద్, అందోల్ కేంద్రాల్లో ఈ ఉచిత కోచింగ్ కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని, శిక్షణ తరగతులు అక్టోబర్ 10, 2026 నుంచి ప్రారంభమవుతాయన్నారు. ఈ కోచింగ్‌లో భాగంగా అభ్యర్థులకు ఉచిత స్టడీ మెటీరియల్ అందించడంతో పాటు, అనుభవజ్ఞులైన బోధనా సిబ్బందిచే పోటీ పరీక్షలకు సంబంధించిన అంశాలపై శిక్షణ, శారీరక దారుఢ్య పరీక్షలకు సిద్ధమయ్యేలా ఫిజికల్ ట్రైనింగ్ కూడా అందించనున్నట్లు పేర్కొన్నారు. అర్హత కలిగిన అభ్యర్థులు అక్టోబర్ 3 నుంచి అక్టోబర్ 7, 2026 వరకు సంబంధిత పోలీస్ స్టేషన్లలో దరఖాస్తు చేసుకోవాలని జిల్లా ఎస్పీ సూచించారు.పోలీసు ఉద్యోగాల కోసం సన్నద్ధమవుతున్న యువతను ప్రోత్సహించాలన్న ఉద్దేశ్యంతో అభ్యర్థులకు అవసరమైన మార్గదర్శకత్వం, ఉచిత స్టడీ మెటీరియల్, నాణ్యమైన బోధన, ఫిజికల్ ట్రైనింగ్ అందించేందుకు ఈ కార్యక్రమాన్ని నిర్వహిమచడం జరుగుతుందని, అర్హత కలిగిన అభ్యర్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని, క్రమశిక్షణతో శిక్షణ పొందుతూ పోలీసు ఉద్యోగాల సాధనకు కృషి చేయాలని జిల్లా ఎస్పీ సూచించారు.






# సంగారెడ్డిలో కల్తీ వంటనూనె దందా బంచి బయటపడింది

## ముకుదుంనగర్‌లోని గ్లోబల్ ట్రేడర్‌పై ఆహార భద్రతా అధికారుల దాడి

## నకిలీ గోల్డ్ డ్రాప్, ఫ్రీడమ్ ఆయిల్ బ్రాండ్లు స్వాధీనం







**సంగారెడ్డి ప్రజా జ్యోతి ప్రతినిధి**

సంగారెడ్డిలో కల్తీ వంటనూనె దందా ఒకటి వెలుగులోకి రావడంతో వినియోగదారులు ఆందోళన చెందుతున్నారు. విశ్వసనీయ సమాచారం ఆధారంగా, ఆహార భద్రతా అధికారులు, సంగారెడ్డి టౌన్ పోలీసులతో కలిసి ముకుదుంనగర్‌లోని గ్లోబల్ ట్రేడర్‌లో ఆకస్మిక తనిఖీ నిర్వహించి, గోల్డ్ డ్రాప్, ఫ్రీడమ్ వంటి ప్రముఖ బ్రాండ్ల పేర్లతో ఉన్న నకిలీ వంటనూనె టిన్లు, ప్యాకెట్లను స్వాధీనం చేసుకున్నారు. ప్రజారోగ్యాన్ని పరిరక్షించడం అధికారుల ప్రధాన బాధ్యత అని జిల్లా ఆహార నియంత్రణ అధికారి అమృత వల్లి అన్నారు. మార్కెట్లో వంటనూనెలను వివిధ బ్రాండ్ పేర్లతో విక్రయిస్తున్నారని, కొందరు తయారీదారులు అక్రమ లాభాలు ఆర్జించడానికి ప్రసిద్ధ బ్రాండ్ల పేర్లను వాడుకుంటున్నారని ఆరోపణలు ఉన్నాయని ఆమె తెలిపారు. తనిఖీ సందర్భంగా, గ్లోబల్ ట్రేడర్ ఆయిల్ మిల్లులో ఆహార భద్రతా నిబంధనలను ఉల్లంఘిస్తూ కార్యకలాపాలు జరుగుతున్నట్లు అధికారులు గుర్తించినట్లు సమాచారం. తనిఖీ అనంతరం, అధికారులు చర్యలు తీసుకుని నూనె మిల్లును సీల్ చేశారు.

లక్షలాది మంది ప్రతిరోజూ ఉపయోగించే వంట నూనెలో కల్తీ ఆరోపణలు తీవ్ర ఆందోళనలను రేకెత్తించాయి. వ్యక్తిగత లాభాల కోసం ప్రజల ఆరోగ్యాన్ని ప్రమాదంలో పెట్టడాన్ని సహించలేమని అధికారులు నొక్కి చెప్పారు.

### కల్తీ నూనె ఎక్కడ నుండి సరఫరా అవుతోంది?

యూనిట్‌ను స్వాధీనం చేసుకుని, సీల్ చేయడం అనేక ప్రశ్నలను లేవనెత్తింది. అసలు కల్తీ నూనె ఎక్కడ నుండి వస్తోంది? అది ఎవరికి సరఫరా చేయబడింది? అనుమానిత నూనె ఏ ప్రాంతాలకు, మార్కెట్లకు చేరుతోంది? ఇప్పటికే మార్కెట్లోకి ఎంత నూనె ప్రవేశించింది?కేవలం ఒక మిల్లును సీల్ చేయడానికి చర్యను పరిమితం చేయకుండా, మొత్తం సరఫరా గొలుసుపై సమగ్ర దర్యాప్తు జరపాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. ముడి పదార్థాలను ఎక్కడ నుండి సేకరించారు, ఏ బ్రాండ్ పేర్లతో తయారైన నూనెను విక్రయించారు, ఎంత నూనె ఉత్పత్తి అయింది, ఎంత నూనె ఇప్పటికే వినియోగదారులకు చేరింది అనే విషయాలపై కూడా దర్యాప్తు చేయాలని అధికారులను కోరారు.జిల్లా వ్యాప్తంగా ఉత్పత్తులను సరఫరా చేయడంలో ప్రమేయం ఉన్నట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న వ్యాపారులు, పంపిణీదారులందరినీ అధికారులు గుర్తించి, దర్యాప్తులో వెల్లడైన అంశాల ఆధారంగా తగిన చర్యలు తీసుకోవాలి.

### కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజల విజ్ఞప్తి

వంట నూనెలో కల్తీకి పాల్పడి, ప్రజారోగ్యంతో చెలగాటం ఆడుతున్నారని ఆరోపణలు ఎదుర్కొంటున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని నివాసితులు డిమాండ్ చేశారు. గ్లోబల్ ట్రేడర్ వ్యవహారంపై సమగ్ర దర్యాప్తు జరిపి, దోషులుగా తేలిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని వారు సంబంధిత శాఖలను కోరారు.కల్తీగా అనుమానిస్తున్న వంట నూనెను కొనుగోలు చేయవద్దని, వంట నూనెలు కొనుగోలు చేసేటప్పుడు అప్రమత్తంగా ఉండాలని ఆహార భద్రతా శాఖ వినియోగదారులకు సూచించింది. సరైన ప్యాకేజింగ్, లైసెన్సింగ్, నాణ్యతకు సంబంధించిన గుర్తులను తనిఖీ చేయాలని, విశ్వసనీయమైన వనరుల నుండి మాత్రమే వంట నూనెలను కొనుగోలు చేయాలని కూడా వినియోగదారులకు సూచించారు.న్నవి ఏవైనా కనిపిస్తే, వెంటనే ఆహార భద్రతా అధికారులకు తెలియజేయాలని జిల్లా ఆహార నియంత్రణ అధికారి అమృత వల్లి ప్రజలకు విజ్ఞప్తి చేశారు.ఇప్పుడు తలెత్తుతున్న కీలక ప్రశ్నలు: ఈ కల్తీ నూనె రాకెట్ వెనుక ఎవరున్నారు? సరఫరా అవుతున్న యూనిట్‌లో నూనె ఎక్కడ తయారవుతోంది? కొనసాగుతున్న తనిఖీలు, దర్యాప్తుల నుండి ఇంకా ఏమేమి వెలుగులోకి వస్తాయి?నిరాధారమైన బ్రాండ్ నకిలీ ఆరోపణలను తొలగించండి, పునరావృత దర్యాప్తును తగ్గించండి, చట్టపరంగా మరింత జాగ్రత్తతో కూడిన ఆరోపణలపై ప్రశ్నలు లేవనెత్తండి.